# సారొస్తున్నారు..

- నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ రాక
- నాలుగు చోట్ల ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్న ప్రగతి ప్రదాత
- దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాలలో బహిరంగ సభలు
- పార్టీశ్రేణుల విస్తృత ఏర్పాట్లు
- పర్యవేక్షించిన ఎమ్మెల్యేలు ఆల, చిట్టెం, రాజేందర్‌రెడ్డి, బండ్ల
- పోటాపోటీగా జనసమీకరణ



దేవరకద్రలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సోమవారం సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. మూడు జిల్లాలు.. నాలుగు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాల నియోజకవర్గాల్లోని ప్రజా ఆశీర్వాద సభలకు ప్రగతి ప్రదాత హాజరుకానున్నారు. ఆయా ప్రాంతాల్లో పార్టీశ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అన్నిచోట్ల పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించేందుకు ఇప్పటికే పార్టీ అభ్యర్థులు సమావేశాలు నిర్వహించి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా కేసీఆర్ బహిరంగ సభలు ఉండటంతో ఉమ్మడి జిల్లాలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఇటీవల పార్టీలో సీనియర్ నేతలంతా చేరడం. కేసీఆర్ కీల క సభలకు హాజరుకావడం రాజకీయ వేడిని రగిలిస్తోంది. ఇప్పటికే అన్ని పార్టీల కంటే ముందే బీ ఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నా రు. అభ్యర్థులకు మద్దతుగా కేసీఆర్ అన్ని నియోజకవర్గాల్లో పర్యటించేందుకు తేదీలు కూడా ఖరారయ్యాయి. ఈ టూర్లను విజయవంతం చేసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి నాలుగు చోట్ల ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొంటుండడంతో జిల్లా పోలీసు యంత్రాంగం భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇప్పటికే హెలిప్యాడ్ల నిర్మాణం పూర్తవగా.. సభా వేదిక, గ్యాలరీలను వేర్వేరుగా ఏర్పాటు చేశారు. సభలకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా జనం తరలివస్తుండడంతో బీఆర్ఎస్‌లో ఉత్సాహం నెలకొన్నది. దేవరకద్రలో ఎమ్మెల్యే ఆల వెం కటేశ్వర్‌రెడ్డి, మక్తల్‌లో చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నారాయణపేటలో రాజేందర్ రెడ్డి, గద్వాలలో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

### ఒకే రోజు నాలుగు చోట్ల..

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒకేరోజు ఉమ్మడి జిల్లాలోని నాలుగు సభల్లో పాల్గొనున్నారు. దేవరకద్ర, గద్వాల, నారాయణపేట, మక్తల్ జరిగే ప్రజాఆశీర్వాద సభల్లో పాల్గొనున్నారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని కురుమూర్తికి వెళ్లే రహదారిలో బాలుర జూనియర్ కళాశాల మైదానంలో సభావేదికను ఏర్పాటు చేశారు. అనంతరం గద్వాల ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననుండగా, అయిజ రహదారిలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. గద్వాల నుంచి మక్తల్ చేరుకుంటారు. మక్తల్ పట్టణంలోని ఎల్లమ్మకుంట కాటన్ మిల్ వెనకాల సభావేదికను సిద్ధం చేశారు. ఇక్కడి నుంచి నేరుగా నారాయణపేటకు వెళ్తారు. నారాయణపేట పట్టణంలోని స్టేడియం మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహిస్తారు. అక్కడి నుంచి నేరుగా హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

### గులాబీమయమైన నియోజకవర్గాలు..

ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొనడానికి వస్తున్న పార్టీ అధినేతకు స్వాగతం పలకడానికి పెద్దఎత్తున ఫ్లెక్సీలు, గులాబీ జెండాలు ఏర్పాటు చేస్తున్నారు. సభకు వచ్చే రహదారుల వెంట నాయకుల స్వాగత తోరణాలు, జెండాలతో దేవరకద్ర, జోగుళాంబ గద్వాల, మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలు గులాబీమయంగా మారాయి. రహదారుల చుట్టుపక్కల మొత్తం పార్టీ జెండాలను కట్టి అధినేతకు స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేశారు. సభావేదిక చుట్టుపక్కల పార్టీ అ భ్యర్థులు భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో సభాప్రాంగణం మొత్తం గులాబీమయమైంది.

### కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఉత్కంఠ..

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే రాజకీయ పార్టీలు తమ అస్త్రాలను సిద్ధం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గులాబీ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లా సభల్లో ఏం మాట్లాడబోతున్నారనే ఉత్కంఠ నెలకొంది. నడిగడ్డలో సీఎం చేసే ప్రసంగంపై అందరి దృష్టిపడింది. ఇక్కడే బీజేపీ నేతలపై విరుచుకుపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. అలాగే నారాయణపేటలో గత ఎన్నికల్లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన సీఎం అధికారం వచ్చిన వెంటనే పేటను జిల్లా చేస్తామని చెప్పి ఆకలను నెరవేర్చారు. మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేసి జిల్లా ప్రజలకు కానుకగా ఇచ్చారు. జిల్లా ఏర్పడ్డాక కేసీఆర్ ఎన్నికల ప్రచారానికి రావడంతో జిల్లా రూపురేఖలే మారిపోవడం గమనార్హం. మళ్లీ గెలిపిస్తే జిల్లాను మరింత సస్యశ్యామలం చేసే అవకాశం లేకపోలేదు. అలాగే దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాల్లో ఇచ్చిన హామీలకు మించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మొత్తంపైన పార్టీ అధినేత వస్తుండడంతో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకోనున్నది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

# వడ్డెర, గౌడ కులస్తులు శ్రమజీవులు

- రేపటి తరాలు ఉన్నత స్థానంలో ఉండేలా కృషిచేద్దాం
- సీఎం కేసీఆర్ చొరవతోనే పట్టణాల్లో నీరా కేఫ్‌లు
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వన్స్ మోర్ సీఎం కేసీఆరే..
- మంత్రి సింగిరెడ్డికి మద్దతుగా నిలవాలి
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి



గౌడ, వడ్డెర కులసంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మహిళలు

వనపర్తి,నవంబర్ 5 : వడ్డెర, గౌడ కులస్తులు శ్రమజీవులని, రేపటి తరానికి కులవృత్తులనే కాదు వారి ఉన్నత భవిష్యత్‌కు మంచి అవకాశాలను అందించాలని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఆదివారం నిర్వహించిన వడ్డెర, గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, ఆయా కుల సంఘాల నాయకులతో కలిసి మంత్రి సింగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వడ్డెరులు ఎన్నో చారిత్రక కట్టడాల నుంచి భవనాలు నిర్మాణాలు చేపట్టినప్పటికీ వారి జీవితాల్లో వెలుగులు లేవన్నారు. ప్రస్తుత ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా వృత్తిని మార్చుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3 వేలు అందించనున్నదని తెలిపారు. అలాగే పేదలకు ప్రభుత్వమే ఇండ్ల స్థలాలను కేటాయిం చి, గృహలక్ష్మి పథకం కింద రూ. 3లక్ష లు అందించనున్నదన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారి గురుకులాలను ఏర్పాటు చేసి ఉన్నతమైన విద్యను అందిస్తుందన్నారు. రాజకీయంగా ఎదగాలంటే సంఖ్య బలం కాదని, అందరివాడిలా మెలగాలని, అప్పుడే రాజకీయంలో ఎదుగుతామన్నారు. నాడు సాగు, తాగు నీరు, విద్యుత్ లేక ఈ ప్రాంత ప్రజలు వలసలు పోయేవారని, ప్రస్తుత పరిస్థితులు ఎలా మారుతున్నాయో మీకు తెలిపేందుకు ప్రతి గ్రామంలో అభివృద్ధి ప్రస్థానం డ్యాకుమెంటరీ ప్రదర్శిస్తున్నామన్నారు. అభివృద్ధి ఆగిపోకుండా ఉండాలంటే రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, దానికి మీమద్దతు ఇవ్వాలని కోరారు.

### గౌడ ఆత్మీయ సమ్మేళనంలో..

గత ప్రభుత్వాలు గౌడ కులవ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ గౌడ వృత్తిపై పూర్తి విశ్లేషించి వారికి అండగా నిలిచి జీవం పోశారన్నారు. హైదరాబాద్ పట్టణంలో నీరా కేఫ్‌లను తెరిపించి, కల్లు ప్రాముఖ్యతను వెల్లడించారన్నారు. భవిష్యత్తులో ప్రతి మండల కేంద్రంలో నీరా కేఫ్ దుకాణాలు రానున్నాయన్నారు. హరితహారం కార్యక్ర మం ద్వారా ఈత వనాల ఏర్పాటుకు ప్ర భుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే గీత కార్మికులకు బీమా పథకాన్ని కూడా తీసుకొచ్చిందన్నారు. వైన్‌షాపుల కేటాయింపులో కూడా గీతకార్మికులకు 15శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. జిల్లాకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు కోసం ము న్సిపా లిటీని ఒప్పించి పాలిటెక్నిక్ భవన ఎదుట కాంస్య విగ్రహం ఏర్పాటు చే యించామని, అలాగే ఎకరా స్థలం గౌడ సంఘం భవ నం కోసం కూడా కేటాయించామని వా టిని ఎన్నికల అనంతరం ప్రారంభించుకుందామన్నారు.

### వన్స్ మోర్ సీఎం కేసీఆరే.. : రావుల చంద్రశేఖర్ రెడ్డి

మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, ఇప్పుడు కొనసాగుతున్న సంక్షేమాలు కొనసాగాలంటే అందరూ బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పదేండ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో మీ కండ్ల ఎ దుట కనబడుతుంది దానిని కొనసాగించాలంటే పనిచేసే నాయకుడు నిరంజన్‌రెడ్డికి మద్దతుగా నిలిచి గెలిపించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. ప్రజలు గమనించాలి నిజం నిలకడగా వస్తుంటే అబద్ధం ఆరుపాదాల మీద తిరుగుతుందన్న సత్యం మీ అందరికీ తెలుసు అందుకని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలందరికీ వివరించాల్సి బాధ్యత మీపై ఉందన్నారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు వచ్చినా రా ష్ట్రంలో సీఎం కేసీఆర్ దూరదృష్టితో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చడంతో ఎక్కడా కరువు పరిస్థితులు రాలేదన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో వ్యవసాయ రంగంలో దేశం మొత్తం తెలంగాణ వైపు దృష్టి సారించేలా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన ఘనత నిరంజన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, వడ్డెర, గౌడ కులపెద్దలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారంగా నిర్వహించడం హర్షించదగినదన్నారు.

### పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

రుక్కన్న పల్లి గ్రామం నుంచి 53, కడుకుంట్ల నుంచి 50 మంది, అలాగే వివిధ గ్రామాల నుంచి 100మంది గౌడ కులస్తులు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.

కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేశ్ గౌడ్, శిక్షణ తరగతుల కన్వీనర్ పురుషోత్తంరెడ్డి కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ, గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, సంగమేశ్వర్‌గౌడ్, వడ్డెర సంఘం నాయకులు జాతీయ కార్యదర్శి ఈశ్వర్, రాష్ట్ర నాయకులు కతాల్, జిల్లా అధ్యక్షుడు భూమయ్య, కార్యదర్శి వెంకటయ్య, వర్కింగ్ అధ్యక్షుడు రమేశ్, జిల్లా నాయకులు వెంకటయ్య, గోపాల్, శరవంద, బీచుపల్లి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తే కటిక చీకటే..

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట,నవంబర్ 5 : తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రైతన్నకు 24గంటల విద్యుత్ ఇచ్చామని కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5నెలల్లో ఐదు గంటల విద్యుత్ ఇస్తూ అక్కడి రైతులను మోసంచేస్తున్నారని, మరోసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుల ప్రచారం చేస్తున్నారని, వారికి రాష్టాన్ని అప్పజెపితే కటిక చీకటే దిక్కు అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. కొత్తకోట పట్టణంలోని చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 11సార్లు కాంగ్రెస్ పాలనే కొనసాగిందని, వారు కడుపులు ఎలా నింపుకోవాలో చూసుకున్నారని కానీ పేదల కడుపులు నింపలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని, రైతన్నల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.40కోట్లతో పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతిఇంటికి కేసీఆర్ బీమా శ్రీరామరక్ష అని అన్నారు.

### విశ్రాంతి ఉద్యోగులు విశ్రమించొద్దు

తెలంగాణ ఉద్యమంలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నవంబర్ 30వ తేదీ వరకు విశ్రాంతి ఉద్యోగులు విశ్రమించొద్దని, వారి కుటుంబ సభ్యులతో పాటు మరో ఐదు కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. పట్టణంలోని తన నిధుల నుంచి భవనం ఏర్పాటు కోసం లక్షలు వెచ్చించానన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అప్పుడే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

### కాంగ్రెస్,బీజేపీ నుంచి భారీగా చేరికలు

ఆదివారం పట్టణంలోని 4, 5,7,15 వార్డులకు చెందిన పలువురు యువకులు బాబురెడ్డి,రవీందర్‌రెడ్డి, సుభాశ్, ఖాజామైనుద్దీన్ ఆధ్వర్యంలో 200మంది యువకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో కరుణారెడ్డి, భరత్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, నరేశ్, అరుణ్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, మథిన్, అక్బర్, ఆసిఫ్ పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాబురెడ్డి, కొండారెడ్డి, బాలకృష్ణ, భీంరెడ్డి, బాల్‌నారాయణ, కౌన్సిలర్లు రాములుయాదవ్, కొండారెడ్డి, సంధ్య, పద్మ, రామ్మోహన్‌రెడ్డి, నాగన్నసాగర్, తిరుపతయ్య, ఖాజామైనుద్దీన్, అయ్యన్న, రవీందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మిషేక్, వహీద్, పెంటన్నయాదవ్, శివకుమార్‌రెడి, భీంరెడ్డి, అధ్వాని శ్రీను, అవంతి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు